ప్రజల కోసం వైఎస్సార్ సీపీ పోరాటం

● పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి మేరుగు నాగార్జున
● పలు గ్రామాలకు పార్టీ కమిటీల నియామకం


బూసరపల్లి గ్రామ కమిటీతో మేరుగు నాగార్జున


రామచంద్రాపురం గ్రామంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

చీమకుర్తి రూరల్:

సీఎం చంద్రబాబు మోసపూరిత పాలనను ఎండగడుతూ ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ పోరాటం చేస్తోందని ఆ పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. శుక్రవారం రాత్రి చీమకుర్తి మండలంలోని రామచంద్రాపురం, బూసరపల్లి గ్రామాల్లో బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాల్లో పలు గ్రామాలకు పార్టీ కమిటీలను ఎంపిక చేశారు. ముఖ్యఅతిథిగా మేరుగు నాగార్జున పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను పార్టీలు, కులమతాలు చూడకుండా అర్హులందరికీ అమలు చేశారని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కూటమి పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వంపై 15 నెలల్లోనే వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కూటమి మోసాలపై వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ కమిటీలను నియమించారు. కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు చీదర్ల శేషు, రైతు విభాగం మండల అధ్యక్షుడు నల్లూరి చంద్ర, సర్పంచ్‌లు మన్నం వెంకటరావు, రాజేంద్ర, కత్తి రమణారెడ్డి, పిన్నిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఓబులరెడ్డి, నియోజకవర్గ యూత్ నాయకుడు అన్వేష్, మండల స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు సాదినేని వెంకటరావు, గోరిరెడ్డి ఓబులరెడ్డి, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, మేకల వీరారెడ్డి, డి.శేషారెడ్డి, బొడ్డు కోటేశ్వరరావు, ఆర్‌టీఐ మండల అధ్యక్షుడు సంతోష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గండి రోశయ్య, పాలెపు తిరుపతి స్వామి, కడియాల మల్లికార్జున, ఎం.బాలాజీ, సుంకర శ్రీను, వాకా అరుణ కోటిరెడ్డి, యర్ర్యగుంట్ల మోహన్, బొడ్డపాటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

జీఎల్ పురం గ్రామ కమిటీ...

అధ్యక్షునిగా గోరంట్ల చెన్నకృష్ణ, ఉపాధ్యక్షునిగా కొల్లూరి జనార్దన్, బెజవాడ రామయ్య, ప్రధాన కార్యదర్శులుగా పూనాటి వెంకటరావు, నల్లూరి కప్పయ్య, బూత్ కన్వీనర్‌గా గోరంట్ల నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా రాకింది సుధాకర్, గర్నిపూడి బాబూరావు, బీసీ సెల్ అధ్యక్షునిగా టి.కోటేశ్వరరావు, యూత్ విభాగం అధ్యక్షునిగా మందాటి వెంకటేష్, రైతు విభాగం అధ్యక్షునిగా నల్లూరి నారాయణ, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా వలేటి సిద్దయ్య, సేవాదళ్ అధ్యక్షునిగా పూనాటి శ్రీహరి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా రాకింది నాగమల్లేశ్వరి, కార్యదర్శులుగా రామలింగం, ఇంకొల్లు బసవయ్య, కోటా శేఖర్, జి.వెంకటేశ్వర్లు, రాకింది నాగేష్, కార్యవర్గ సభ్యులుగా రాకింది పెద నాగేష్, రాకింది వెంకటేశ్వర్లు, పి.రవణయ్య, పూనాటి రామారావు, మందాటి హనుమంతరావు నియమితులయ్యారు.

బూసరపల్లి గ్రామ కమిటీ...

అధ్యక్షునిగా కత్తి రమణారెడ్డి, ఉపాధ్యక్షునిగా మేళం శ్రీను, మందల రమణయ్య, ప్రధాన కార్యదర్శులుగా కూనంనేని వెంకటరావు, రాకింది వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్‌గా రాకింది వెంకటరావు, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా కొమ్మాలపాటి అశోక్, బీసీ సెల్ అధ్యక్షునిగా షేక్ షలీమ్, యూత్ విభాగం అధ్యక్షునిగా పుల్లగూర బ్రహ్మనాయుడు, రైతు విభాగం అధ్యక్షునిగా టి.చినఅంకయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా రాకింది అశోక్, సేవాదళ్ అధ్యక్షునిగా రావూరి హనుమంతరావు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా బల్లికుర గోవిందమ్మ, కార్యదర్శులుగా రాకింది రమణయ్య, మేళం రాఘవులు, నల్లపు బ్రహ్మయ్య, రాకింది శ్రీను, పుల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా రాకింది వెంకటసుబ్బయ్య, మందల ఓబులు, మేళం నరసింహారావు, కోడిరామకృష్ణ, రాకింది వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.

పిడతలపూడి గ్రామ కమిటీ...


పిడతలపూడి గ్రామ కమిటీతో మాజీ మంత్రి మేరుగు నాగార్జున

అధ్యక్షునిగా వి.చందు, ఉపాధ్యక్షునిగా జి.కోటేశ్వరరావు, తుమ్మ బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శులుగా పల్లెపాటి శ్రీనివాసరెడ్డి, కొలకటూరి శ్రీను, బూత్ కన్వీనర్‌గా దారుకుమల్లి శేషారెడ్డి, గొర్రెముచ్చు రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా కోతి రాజు, బీసీ సెల్ అధ్యక్షునిగా మునగంటి శ్రీనివాసరావు, యూత్ విభాగం అధ్యక్షునిగా దారుకుమల్లి అవినాష్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షునిగా జి.చినవెంకటేశ్వర్లు, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా ఈర్ల అజయ్, సేవాదళ్ అధ్యక్షునిగా కె.రాజబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా తుమ్మా ఆదిమ్మ, కార్యదర్శులుగా వాకా హరిబాబు, కున్నం శ్రీనివాసరెడ్డి, జి.శ్రీను, కార్యవర్గ సభ్యులుగా తుమ్మ వినోద్, మాగులూరి రామిరెడ్డి నియమితులయ్యారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పీరు బాషా

కొత్తపట్నం: విద్యార్థి దశ నుంచే హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని గ్రో ఆర్గనైజేషన్ సీసీ ప్రాజెక్ట్ మేనేజర్ షేక్ పీరు బాషా సూచించారు. రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం సహకారంతో శనివారం గ్రో ఆర్గనైజేషన్ సీసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ యేసుప్రసాద్‌రావు అధ్యక్షత వహించగా, పీరు బాషా మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి కారకాలు, వ్యాప్తి, లక్షణాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ బీఎస్‌డీ ప్రసాద్, నాగేశ్వరరావు, గ్రోస్టాఫ్ ఎం.వెంకట్రావు, మంగ, సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

● ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి


నాగులుప్పలపాడులో మాట్లాడుతున్న ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి

నాగులుప్పలపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో గుర్తించిన 2,917 మంది నిరక్ష్యరాసులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏపీఎం నరేంద్రకుమార్ అధ్యక్షతన ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద బోధకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమణయ్య మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమానికి విద్యాశాఖ ద్వారా తోడ్పాటు అందిస్తామన్నారు. అక్షర కేంద్రాలను టీచర్లు నిర్ణీత సమయంలో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిని సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ఎంపీడీఓ టి.రవికుమార్, డీఎల్డీఓ సువార్త, వయోజన విద్య డివిజినల్ సూపర్‌వైజర్ టి.పోతురాజు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి పూజలు


బిల్వ దళార్చనలో కాశీవిశ్వేశ్వరస్వామి

ఒంగోలు మెట్రో: మాస శివరాత్రి సందర్భంగా శైవక్షేత్రాల్లో శనివారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఒంగోలు నగరంలోని కేశవస్వామిపేటలో కాశీవిశ్వేశ్వర దేవస్థానంలో, లాయరుపేట షిర్డీ సాయిబాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న మరకత రాజసిద్దేశ్వరస్వామికి, బాలాజీరావుపేటలోని దుర్గా మల్లేశ్వరస్వామికి, సంతపేట షిర్డీ సాయిబాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న కాశీవిశ్వేశ్వరస్వామికి, అంజయ్య రోడ్డులోని సాయి శివ పంచముఖ దేవస్థానంలో, కొత్తపట్నం బస్టాండ్ తూర్పుపాలెం శివాలయంలో, రంగారాయుడు చెరువు దగ్గర అరుణాచలేశ్వరస్వామికి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఉదయం పంచామృతాలు, సుగంధ పరిమళ ద్రవ్యాలు, వివిధ రకాల పండ్ల రసాలతో రుద్రాభిషేకం నిర్వహించి స్వామివారి మూలవిరాట్లను వివిధ రకాల పూలతో అలంకరించారు. బిల్వ దళాలతో అర్చన చేశారు. స్థానిక భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

క్విస్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్న్‌షిప్


ఇంటర్న్‌షిప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

ఒంగోలు సిటీ: స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం తమ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందిస్తోంది. అందులో భాగంగా యూకేకి చెందిన ప్రముఖ కార్డిఫ్ యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించనుంది. ఇప్పటికే మొదటి బ్యాచ్‌లో 30 మంది అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్లు పొందారు. శుక్రవారం రెండో బ్యాచ్ మొదలైంది. ఈ శిక్షణలో భాగంగా 33 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో 45 రోజుల పాటు అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్‌లో ఇంటర్న్‌షిప్ చేయనున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి తెలిపారు. కార్డిఫ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాజ్‌రామచంద్రన్ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య బోధించనున్నారు. క్విస్ కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ జాఫర్ అలి, డీపీఎస్ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి.సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సీఎస్ఈ హెచ్‌వోడీ డాక్టర్ బుజ్జిబాబు, ఏఐఎమ్ ఎల్‌హెచ్‌వోడీ డాక్టర్ జి.లక్ష్మీ వరప్రసాద్, ఐటీ హెచ్‌వోడీ డాక్టర్ సెంథిల్ పర్యవేక్షించారు.

సెలవయ్యా.. గణపయ్యా..




గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయకచవితి సందర్భంగా గత నెల 27వ తేదీ ఏర్పాటు చేసిన గణపయ్య విగ్రహాలకు 11 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో విశేష పూజలు చేశారు. శనివారం చివరిరోజు అంగరంగ వైభవంగా ఊరేగించారు. కొత్తపట్నం సముద్రతీరానికి తరలించి నిమజ్జనం చేశారు.

– సాక్షి, ఒంగోలు






ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన సదస్సు

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): జిల్లా పరిశ్రమల కేంద్రం వారిచే స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాసరావు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ విజయ, పరిశ్రమలశాఖ అధికారులు పాల్గొన్నారు

నేడు ఉచిత వైద్య శిబిరం

ఒంగోలు టౌన్:నగరంలోని నెల్లూరు బస్టాండు సెంటర్ సమీపంలో గల తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో ఆదివారం దాచూరి స్మారక మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలలకోసారి నిర్వహించే ఈ శిబిరంలో బీపీ, సుగర్, పక్షవాతం, మూర్ఛ రోగులకు ఉచితంగా వైద్యసేవలు అందించనున్నట్లు చెప్పారు. రెండు నెలలకు సరిపడా మందులను కేవలం రూ.200కు అందించనున్నట్లు చెప్పారు. ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరానికి వచ్చే వారు పాత రిపోర్టులు, పాత మందుల చీటీలతో రావాలని సూచించారు.

ప్రభుత్వ సంస్థలను అదానీకి అప్పగించే కుట్రలు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

ఒంగోలు టౌన్: దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి యం.రమేష్ విమర్శించారు. ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం సీఐటీయూ 13వ జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాటాలు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని తెలిపారు. స్కీం వర్కర్లకు వేతనాలు సరిగా ఇవ్వడం లేదని, కనీస వేతనాలను అమలు చేయడం లేదని చెప్పారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సామాన్య నిరుపేద ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికులను ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో దర్శిలో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కాలం సుబ్బారావు, జీవీ కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, పి.కల్పన, కె.శ్రీనివాసరావు, టి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.


ఉద్యోగులకు పెండింగ్ డీఏలు ఇవ్వాలి

● ఏపీ టీచర్స్ గిల్డ్ డిమాండ్

ఒంగోలు సిటీ: దసరా కానుకగా ఉద్యోగులకు రావాల్సిన మూడు విడతల డీఏ వెంటనే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు, సీహెచ్ ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన 2024 నుంచి 2025 సంవత్సరాలకు సంబంధించి 3 విడతల డీఏ, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, పీఆర్సీ అరియర్, డీఏ అరియర్, సరెండర్ లీవ్ అమౌంట్ పెండింగ్ లో ఉన్నాయనీ వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 2024 జనవరి డీఏను ప్రకటించి దసరా కానుకగా అన్ని రకాల అరియర్స్ విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

క్లుప్తంగా

గణనాథునికి అన్నకోటి మహోత్సవం


అన్నకోటి మహోత్సవం అందుకుంటున్న వినాయకుడు

ఒంగోలు మెట్రో; వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు శనివారం ఉదయం ఒంగోలు గద్దలగుంటలోని నెహ్రూ బొమ్మ దగ్గర వరసిద్ధి వినాయకస్వామికి నిమజ్జనం సందర్భంగా అన్నకోటి ఉత్సవం నిర్వహించారు. విశేష పంచహారతులు, లడ్డూ వేలంపాట జరిపించారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మైనంపాటికి లేపాక్షి ఫౌండేషన్ ప్రశంసపత్రం

ఒంగోలు మెట్రో: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర అనే అంశంపై లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవితల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఒంగోలుకు చెందిన ఎర్రన్న సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మైనంపాడు సాయికుమార్ రాసిన కవితను అభినందిస్తూ ఫౌండేషన్ వారు ప్రశంసపత్రం పంపించారు.

జానపద కళలను కాపాడుకుందాం


శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చీమకుర్తి: రోజురోజుకూ అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుకునేందుకు ప్రజానాట్యమండలి తరపున చీమకుర్తిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ప్రజానాట్యమండలి సీనియర్ నాయకుడు ఉబ్బా కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పొత్తూరి సురేష్ తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాలను శనివారం చీమకుర్తిలోని యూటీఎఫ్ భవనంలో వారు ప్రారంభించారు. ప్రజలను చైతన్యపరచడం కోసం జానపద కళలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఆసక్తి కలిగిన కళాకారులు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం


చతుర్వేద పారాయణలో అర్చకులు

ఒంగోలు మెట్రో: స్థానిక శ్రీగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు, వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. నాదనీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేశారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలాదేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీకుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు


వేములపాడులో పాల్గొన్న ఐసీడీఎస్ అధికారులు

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): సంతనూతలపాడు మండలంలోని పలు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. వేములపాడులో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతీబాయ్ మాట్లాడుతూ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని పిల్లలకు సమపాళ్లలో అందించడం వలన వారి ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఇందిర, కల్పన, రమణమ్మ, సుశీల, సుజాత, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.